

16 నుంచి బషీర్ బీబీ ఉర్స్ ఉత్సవాలు

ప్రజాశక్తి-యు.కొత్తపల్లి

ఈ నెల 16వ తేదీ నుండి పొన్నాడలో ఉన్న బషీర్ బీబీ ఉర్స్ ఉత్సవాలు ప్రారంభం కానున్నట్లు ముస్లిం పెద్దలు శుక్రవారం తెలిపారు. హిందూ ముస్లిం అని తేడా లేకుండా రాష్ట్రం నుంచే కాకుండా, దేశవ్యాప్తంగా రానున్న యాత్రికులకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని పేర్కొన్నారు ఈ నెల 18నఉత్సవాలు ముగుస్తాయని తెలిపారు. 18న రాత్రి 10 గంటలకు రేడియో టీవీ సింగర్స్ చాంద్ అలీస్, షాదీగా సంబరితో కాంపిటీషన్ కావాలి ప్రోగ్రామ్స్ జరుగుతాయని తెలిపారు. ముస్లిం సోదరులు బషీర్ బీబీగా హిందువులు బంగారు పాపగా పిలిచే దర్గాకు ముంబై, హైదరాబాద్, ఢిల్లీ, కలకత్తా, దేశంలో ప్రధాన పట్టణాల నుంచి వచ్చే యాత్రికులకు నివాసాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.

బిజెపితో అంటకాగేవారిని సాగనంపండి

పిసిసి అధ్యక్షురాలు వైఎస్.షర్మిల

ప్రజాశక్తి- రాజమహేంద్రవరం ప్రతినిధి, చాగల్లు

బిజెపితో అంటకాగేవారిని రానున్న ఎన్నికల్లో సాగనంపాలని పిసిసి అధ్యక్షులు వైఎస్.షర్మిల ప్రజలకు పిలుపునిచ్చారు. తూర్పుగోదావరి జిల్లా చాగల్లులో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రచ్చబండను నిర్వహించారు. అలాగే కాకినాడ జిల్లా తునిలో రోడ్‌షోలో ఆమె పాల్గొన్నారు. చాగల్లులో జరిగిన రచ్చబండలో ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. దళితుల సమస్యలు, చాగల్లు షుగర్‌ఫ్యాక్టరీ మూత వల్ల ఉపాధి కోల్పోయిన వారి సమస్యలను పలువురు ఆమె దృష్టికి తీసుకెళ్లారు. ప్రతిపక్ష నేతగా జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీ అమలుకు నోచుకోలేదని పలువురు వాపోయారు. దళిత మహిళ హోం మంత్రిగా ఉన్నారని, ఆమె నియోజకవర్గంలోనే దళితులకు రక్షణ లేకుండా పోయిందని దళిత నాయకుడు బొంత శ్యామ్‌ప్రకాష్ ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ విధానాలతో రవాణారంగ కుదేలైందని ఆ రంగ కార్మికులు ఆమె వద్ద సమస్యలను ఏకరువు పెట్టారు.

ఈ సందర్భంగా ప్రజలను ఉద్దేశించి షర్మిల మాట్లాడారు. మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు, రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ ఇద్దరు బిజెపికి తొత్తులుగా ఉన్నారన్నారు. వారి స్వార్థ ప్రయోజనాల కోసం రాష్ట్ర ప్రజల ప్రయోజనాలను బిజెపి వద్ద తాకట్టు పెనట్టారన్నారు. బిజెపితో పొత్తు కోసం ఇరుపార్టీలు తహతహలాడుతున్నాయన్నారు. విభజన హామీలు అమలు చేయకుండా రాష్ట్రానికి తీవ్ర అన్యాయం చేసిన బిజెపి పక్షాన చేరే వారికి తగిన బుద్ధి చెప్పాలన్నారు. రానున్న ఎన్నికల్లో టిడిపి, వైసిపిలకు ఓటు వేస్తే బిజెపికి ఓటు వేసినట్టేనన్నారు.కొవ్వూరు ఎంఎల్‌ఎ తానేటి వనతి హోం మంత్రిగా ఉండి కూడా దళితులపై దాడులను ఆపలేకపోతున్నారన్నారు. వైసిపి నాయకుల అన్యాయాలను ప్రశ్నించిన వారిపై దాడులు పెరిగాయన్నారు. హత్యలకూ వారు వెనకాడట్లేదన్నారు. ధరలను అదుపుచేయడంతో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. సంక్షేమ పథకాల పేరుతో పావలా ఇచ్చి రూపాయి లాక్కుంటున్నారన్నారు. కుటుంబంలో ప్రతి బిడ్డకూ అమ్మ ఒడి అని చెప్పి ఒక బిడ్డకు మాత్రమే రాష్ట్ర ప్రభుత్వం రూ.13 వేలు ఇస్తుందన్నారు. సర్కారు కల్తీ మద్యంతో సామాన్యుల ప్రాణాలు గాల్లో కలిసిపోతున్నాయన్నారు. ఆర్‌బికెలున్నా రైతులకు మాత్రం భరోసా లేకుండా పోయిందన్నారు. టిడిపి హయాంలో 7 వేల పోస్టులతో డిఎస్‌సి అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించారన్నారు. ఆ సమయంలో బాబు హేళన చేసిన జగన్, ఇప్పుడు ముఖ్యమంత్రి హోదాలో చేసిందేమిటి? అని ప్రశ్నించారు. దగా డిఎస్‌సితో నిరుద్యోగులను మోసం చేశారన్నారు. చాగల్లులో షుగర్ ఫ్యాక్టరీని తెరిపిస్తానని చెప్పి, ఐదేళ్లయినా నేటికీ ఎందుకు చర్యలు తీసుకోలేదు జగనన్నా? అని ప్రశ్నించారు. వైఎస్‌ఆర్ వారసులు అంటే హామీలు ఇచ్చి మోసం చేయడమా? అని అన్నారు. ఇసుక, మద్యం, భూ కుంభకోణాల ద్వారా సంపాదించిన డబ్బును రాబోయే ఎన్నికల్లో ఈ ప్రభుత్వం విచ్చలవిడిగా పంచనుందన్నారు. డబ్బులు తీసుకున్నా... ఓటు మాత్రం ఆలోచించి వేయాలని పిలుపునిచ్చారు. ఉద్యోగాలు కల్పన, పోలవరం ప్రాజెక్టు, ప్రత్యేక హోదా కాంగ్రెస్ పార్టీ ద్వారానే వస్తాయనేది గుర్తు చేసుకోవాలన్నారు. మోసపూరిత ప్రలోభాలకు లొంగకుండా రాష్ట్ర భవిష్యత్తు కోసం కాంగ్రెస్‌కు ఓటువేయాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే మొదటి సంతకం ప్రత్యేకహోదా ఫైలుపైనే ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు జెడి.శీలం, రఘువీరారెడ్డి, గిడుగు రుద్రరాజు, సుంకర పద్మశ్రీ, ఎ.అరుణకుమారి, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



దివీస్‌ను ఏ బంగాళాఖాతంలో కలిపారు?

దివీస్ పరిశ్రమను జగన్‌మోహన్‌రెడ్డి బంగాళాఖాతంలో కలుపుతున్నారని, ప్రతిపక్షంలో ఉండగా ఉద్యమాలు చేసి ముఖ్యమంత్రి అయ్యాక ఆ పరిశ్రమకు దగ్గరుండి మరీ అనుమతులిచ్చారని విమర్శించారు. దివీస్‌ను ఏ బంగాళాఖాతంలో కలిపారో? అన్నారు. తుని రోడ్‌షోలో పాల్గొన్న షర్మిల స్థానిక మంత్రి దాడిశెట్టి రాజాపై తీవ్ర విమర్శలు గుప్పించారు. ఇసుకవ్యాపారంలో, గుట్కా వ్యాపారాలు చేస్తూ రాజా జేబులు నింపుకుంటున్నారన్నారు. బయట మద్యాన్ని తెచ్చి రెట్టింపు రేట్లకు అమ్ముకుంటున్నారన్నారు. ఆయన పేరు దాడిశెట్టి రాజా కాదు అనుభవించు రాజా అంట కదా? అంటూ ఎద్దేవా చేశారు. బాబు అమరావతి పేర 3డి సినిమా చూపిస్తే జగన్ మూడు రాజధానుల పేర కాలయాపన చేశారన్నారు. చివరికి రాష్ట్రానికి రాజధాని లేకుండా పోయిందన్నారు. రాష్ట్రానికి అన్యాయం చేస్తున్న బిజెపితో బాబు, జగన్‌లు దోస్తీ కడుతున్నారన్నారు. కేంద్రం నుంచి రూ.10 లక్షల కోట్లు రావాల్సి ఉందని, దీనిపై ఎంత నిధులు వచ్చాయో ప్రభుత్వ చెప్పాలని డిమాండ్ చేశారు.

పది, ఇంటర్ పరీక్షలకు పటిష్ట ఏర్పాట్లు

ప్రజాశక్తి-కాకినాడ

పది, ఇంటర్ పరీక్షల నిర్వహణకు వివిధ శాఖల అధికారులు సమన్వయంతో వ్యవహరించి, పటిష్ట ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ డాక్టర్ కృతికాశుక్లా అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లో జిల్లాలో పది, ఇంటర్ పబ్లిక్ పరీక్షలతో పాటు ఎపి ఓపెన్ స్కూల్ సొసైటీ ఎస్ఎస్‌సి, ఇంటర్ పరీక్షల నిర్వహణపై కలెక్టర్ కృతికా శుక్లా,ంవెన్యూ, పాఠశాల విద్య, ఇంటర్మీడియట్, ఓపెన్ స్కూల్ సొసైటీ, పోస్టల్, జిల్లా పరిషత్, పోలీస్, రవాణా, విద్యుత్, వైద్య ఆరోగ్యం, ఆర్టీసీ, పంచాయతీ, మునిసిపల్ తదితర శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. పరీక్ష కేంద్రాలు, పరీక్ష పత్రాల స్టోరేజ్ పాయింట్లు, పోలీస్ బందోబస్తు, ఆర్టీసీ బస్సుల ఏర్పాటు, వివిధ శాఖల మధ్య సమన్వయం తదితర అంశాలపై ఈ సందర్భంగా కలెక్టర్ అధికారులతో చర్చించారు. కలెక్టర్ కతికా శుక్లా మాట్లాడుతూ ఇంటర్మీడియట్ పరీక్షలకు సంబంధించి మొదటి, ద్వితీయ జనరల్ విద్యార్థులతో పాటు ఒకేషనల్ విద్యార్థులకు మార్చి 01వ తేదీ నుంచి 20వ తేదీ వరకు పరీక్షలు జరగనున్నాయన్నారు. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు జరిగే ఇంటర్మీడియట్ పరీక్షలకు జిల్లా వ్యాప్తంగా 59 పరీక్ష కేంద్రాల్లో 44,179 మంది విద్యార్థులు హాజరు కానున్నట్లు ఆమె తెలిపారు. మార్చి 18వ తేదీ నుంచి 30వ తేదీ వరకు రెగ్యులర్ ఎస్-ఎస్‌సీ పబ్లిక్ పరీక్షలతో పాటు ఓపెన్ (ఎస్ఎస్‌సి, ఇంటర్మీడియెట్) పరీక్షలు జరగనున్నాయని కలెక్టర్ తెలిపారు. ఈ పరీక్షలను సజావుగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు పటిష్ట చర్యలు చేపట్టాలన్నారు. ఉదయం 9.30 గంటల నుంచి 12.45 గంటల వరకు జరిగే రెగ్యులర్ పదో తరగతి పరీక్షలు మార్చ్ -2024కు సంబంధించి జిల్లాలో 137 పరీక్షా కేంద్రాల్లో 32,230 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారని కలెక్టర్ ఓపెన్ (ఎస్ఎస్‌సి, ఇంటర్) పరీక్షలు మధ్యాహ్నం 2.30 గంటల నుంచి 5.30 గంటల వరకు జరగనున్నట్లు తెలిపారు. వీటికి 8,751 మంది విద్యార్థులు నమోదు చేసుకున్నట్లు వివరించారు. స్టోరేజ్ కేంద్రాల నుంచి పరీక్ష పత్రాలను సకాలంలో పరీక్ష కేంద్రాలకు చేర్చడం దగ్గర నుండి జవాబు పత్రాలను తిరిగి పోస్ట్ ఆఫీస్‌కు పంపేవరకు ప్రతి విషయంలోనూ అప్రమత్తంగా వ్యవహరించాలని అధికారులను ఆదేశించారు. అన్ని పరీక్షా కేంద్రాల్లో విద్యార్థులు పరీక్షలు రాసేందుకు వీలుగా ఫర్నిచర్, తాగునీరు, విద్యుత్ సరఫరాకు ఇబ్బంది లేకుండా చూడాలని సూచించారు. పరీక్ష కేంద్రాల వద్ద మెడికల్ క్యాంప్‌లు ఏర్పాటు, పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టాలని వైద్య ఆరోగ్యం, పంచాయితీ శాఖల అధికారులను ఆదేశించారు. 144 సెక్షన్ అమలు, బందోబస్తు ఏర్పాటు, భద్రతా చర్యల విషయంలో సమన్వయం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు.


అధికారులతో సమీక్షిస్తున్న కలెక్టర్ కృతికా శుక్లా

మహిళల అభివృద్ధికి సంక్షేమ పథకాలు

ప్రజాశక్తి-కాజులూరు

మహిళల అభివృద్ధికి పలు సంక్షేమ పథకాలు అమలు చేసినట్టు రాజ్యసభ సభ్యుడు పిల్లి సుభాష్ చంద్రబోస్ అన్నారు. శుక్రవారం మండలంలోని జగన్నాథగిరి, తనుమల్ల గ్రామాల్లో ఎంపీ బోస్ స్థానిక నాయకులతో కలిసి గ్రామాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మహిళలకు పెద్ద ఎత్తున సంక్షేమ పథకాలు అమలు చేసినట్టు చెప్పారు. దేశంలోనే అత్యుత్తమంగా అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి కృషి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్‌పిటిసి సభ్యుడు వెంకట సుబ్బారావు, సర్పంచులు కొటాని అరుణ అచ్యుతాంబ, నరాల బాలరాజు, నెల్లి బ్రహ్మాజీ పిల్లి కృష్ణమూర్తి, మండల పరిషత్ ఉపాధ్యక్షుడు పెద్దిరెడ్డి వెంకటరమణ, స్థానిక నాయకులు మాత మురళి, కోటాని గణేశ్వరరావు పాల్గొన్నారు.


నాయకులతో మాట్లాడుతున్న ఎంపీ బోస్

డిఇఒను కలిసిన యుటిఎఫ్ బృందం

ప్రజాశక్తి-కాకినాడ

కాకినాడ జిల్లా నూతన విద్యా శాఖాధికారిగా బాధ్యతలు చేపట్టిన పి.రమేష్‌ను యుటిఎఫ్ నాయకత్వం శుక్రవారం కలిసి అభినందనలు తెలిపారు. జిల్లా విద్యాభివద్ధికి సంఘ నాయకులు, ఉపాధ్యాయులు, విద్యా శాఖ కలిసి పనిచేద్దాం అని, ఉత్తమ ఫలితాలు సాధించడానికి కృషి చేద్దాం అని డిఇఒ తెలిపారు. రాబోయే పదవ తరగతి పరీక్షల్లో వంద శాతం ఉత్తీర్ణత సాధించడానికి కృషి చేయాలని, సి, డి గ్రేడ్ విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని తెలిపారు. జిల్లా నగేష్ అధ్వర్యంలో ప్రధాన కార్యదర్శి చక్రవర్తి, ఆడిట్ కమిటీ కన్వీనర్ ఐ.ప్రసాదరావు, గౌరవాధ్యక్షుడు సాయిరాం, జిల్లా కార్యదర్శులు సీతారామయ్య, వీరబాబు, సత్తిబాబు పాల్గొన్నారు.

ఎఎస్‌పిగా భాస్కరరావు

ప్రజాశక్తి కాకినాడ

కాకినాడ జిల్లా అడిషనల్ ఎస్పీగా నియమితులైన ఎంజెవి.భాస్కరరావు శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. అనంతరం జిల్లా కలెక్టర్ డాక్టర్ కృతికా శుక్లాను ఆయన మర్యాదపూర్వకంగా కలిశారు. ఏలూరు జిల్లా నుంచి సాధారణ బదిలీలో భాగంగా ఆయన కాకినాడ జిల్లాకు వచ్చారు.


కలెక్టర్‌ను కలిసిన ఎఎస్‌పి భాస్కరరావు

9వ రోజు జిజిహెచ్ వర్కర్స్ ఆందోళన

ప్రజాశక్తి-కాకినాడ

తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ కాకినాడ జిజిహెచ్ శానిటేషన్ వర్కర్స్ చేపట్టిన ఆందోళన 9వ రోజైన శుక్రవారం కూడా కొనసాగించారు. కాంట్రాక్టు సంస్థ ప్రతినిధులు కార్మికులతో చర్చలు ప్రారంభించారు. ఈ చర్చల్లో కాంట్రాక్టు సంస్థ తరపున బి.గంగరాజు, గోకేడ రాంబాబు, మోహన్, కార్మికుల తరపున సిఐటియు నగర అధ్యక్షుడు పలివెల వీరబాబు, యూనియన్ నాయకులు సిహెచ్.విజయ్‌కుమార్, జె.శేషు, ఆర్.రమేష్, ఎస్.వాసు, జె.లక్ష్మీ ప్రియ, బి.మంగతాయారు, కృష్ణవేణి, రమణమ్మ, శ్రీకాంత్, రవి పాల్గొన్నారు.



ఆందోళన కొనసాగిస్తున్న జిజిహెచ్ శానిటేషన్ వర్కర్స్

'మెడికవర్'లో ఆదిత్య అటల్ ఫ్యాకల్టీ

ప్రజాశక్తి-గండేపల్లి

ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాల ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ విభాగం ఆధ్వర్యాన ఫ్యాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రాంలో భాగంగా కాకినాడలోని మెడికవర్ హాస్పిటల్‌ను శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా హాస్పిటల్ రేడియాలజిస్ట్ డాక్టర్ గోవిందరెడ్డి హాస్పిటల్‌లో వివిధ రకాల ఎలెక్ట్రానిక్ సంబంధిత స్కానింగ్, సిటి, ఎంఆర్‌టి, అల్ట్రా సౌండ్, ఇసిజి, ఇఇజి పరికరాలు పనితీరు, వినియోగం తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి సహకరించిన హాస్పిటల్ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ గౌతమ్‌రామ్, సెంటర్ హెడ్ సిద్ధారెడ్డి, ఆపరేషన్స్ విభాగం హెడ్ ఖాద్రి, మేనేజర్ అభిలాష్‌కు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం.శ్రీనివాస్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కో ఆర్డినేటర్ డాక్టర్ గమిని శ్రీదేవి, కో-కోఆర్డినేటర్ ఎస్.జగదీశ్, ఇతర అధ్యాపక సిబ్బంది పాల్గొన్నారు.



మెడికవర్ ఆసుపత్రిలో ఆదిత్య ఫ్యాకల్టీ బృందం

నిర్బంధాలపై ఆశా వర్కర్ల నిరసన

8న విజయవాడ ధర్నా సందర్భంగా ఆశా కార్యకర్తలపై ప్రభుత్వం నిర్బంధాన్ని నిరసిస్తూ శుక్రవారం ఆశా వర్కర్స్ జిల్లావ్యాప్తంగా ఆందోళనలు చేపట్టారు.

ప్రజాశక్తి-యంత్రాంగం

కాకినాడ అర్బన్ తహశీల్దారు కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. బాలాచేరువు సెంటర్ మీదుగా మసీదు సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. సిఐటియు జిల్లా కోశాధికారి మలకా రమణ, రామారావు పేట పిహెచ్‌సి నాయకురాలు రెడ్డి సత్యవతి, కాకినాడ నగర కార్యదర్శి మద్దెల భారతి ప్రియ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీ, నిర్మల, సత్యవేణి, రాణి, లక్ష్మీ నరసమ్మ, కుమారి, ఊర్మిళ, అరుణ, మల్లీశ్వరి, పాప, కపావతి, జ్యోతి, పుష్ప, చెక్కల వేణి, మలకా నాగలక్ష్మి, పద్మావతి, గమ్య పాల్గొన్నారు. **పిఠాపురం** తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆశా వర్కర్స్ యూనియన్ నాయకురాలు రమాదేవి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎం.పద్మావతి, పి.కుమారి, జి.స్వాతి, వెంకటలక్ష్మి, భువనేశ్వరి, కృష్ణవేణి, మల్లం, విరవ పిహెచ్‌సి ఆశా వర్కర్స్ పాల్గున్నారు. **కోటనందూరు** సిఐటియు మండల కార్యదర్శి ఎస్‌కె.పద్మ ఆధ్వర్యంలో ఆశా వర్కర్లు తహశీల్దారు కార్యాలయం వద్ద నిరసన తెలిపారు. ర్యాలీగా వెళ్లి కోటనందూరు ప్రధాని కూడలిలో మానవహారం చేపట్టారు. తహశీల్దారు ఎస్‌కె.పాషాకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో నూకరత్నం, లక్ష్మీ అపర్ణ, అమ్మాజీ, స్వర్ణలత, సత్యవతి, పార్వతి, సీతామహాలక్ష్మి, రాజేశ్వరి పాల్గొన్నారు. **యు.కొత్తపల్లి** తహశీల్దారు కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. అనంతరం తహశీల్దారుక ు వినతిపత్రం అందించారు. ఆశా వర్కర్ల మండల కార్యదర్శి ఎం.లక్ష్మి, సిఐటియు మండల కార్యదర్శి కెవివి.సత్యనారాయణ, సిఐటియు మండల అధ్యక్షులు కె.నాగేశ్వరరావు, రైతు సంఘం జిల్లా కార్యదర్శి జి.అప్పారెడ్డి, జి.వెంకట సుబ్బిరెడ్డి, జి.మంగరత్నం పాల్గొన్నారు. **సామర్లకోట** తహసీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. అర్బన్, రూరల్ కార్యదర్శులు సత్య కుమారి, హెన్రీ గ్రేస్, సిఐటియు మండల కార్యదర్శి ఎన్.సురేష్ కుమార్, అంగన్వాడీ అర్బన్ కార్యదర్శి టి.నాగమణి, ఐద్వా జిల్లా కార్యదర్శి ఎన్.వరలక్ష్మి, పాల్గొన్నారు. **జగ్గంపేట** తహశీల్దార్ కార్యాలయం అవరణలో ధర్నా నిర్వహించారు. ఆశా వర్కర్స్ యూనియన్ నాయకురాలు సిహెచ్ మంగ మాట్లాడారు. యూనియన్ నాయకులు టి.మారమ్మ, సిహెచ్.సత్యవతి, జ్యోతి, చిన్నారి, నీలవేణి, అప్పలకొండ, రమణమ్మ, ఆదిలక్ష్మి, ఉన్నారు. తాళ్లరేవు: **తాళ్లరేవులో** భారీ ర్యాలీ నిర్వహించారు. తొలుత తహశీల్దారు కార్యాలయం వద్ద బైఠాయించారు. సంతపేట నుండి ర్యాలీ నిర్వహించారు. ఎపి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు టేకుమూడి ఈశ్వరరావు, దుప్పి అదృష్టదీపుడు, మంద నక్క తణుకు రాజు, గోడి భాస్కరరావు, పినపోతు రాజు తదితరులు మద్దతు తెలిపారు. ఆశా వర్కర్లు పి.అనంతలక్ష్మి, ఆర్.నాగలక్ష్మి, ఎస్.కళావతి, జి.శ్రీదేవి, పార్వతి, అమ్మాజీ, వరలక్ష్మి, విమల, చంద్రావతి, దేవి పాల్గొన్నారు. **గండేపల్లి** తహశీల్దారు కార్యాలయం వద్ద నిరసన తెలిపారు. ఆశా వర్కర్ల మండల సంఘ అధ్యక్షులు లలిత దివ్య శాంతి పాల్గొన్నారు. **పెద్దాపురం** తాసిల్దార్ కార్యాలయం వద్ద నోటికి నల్ల రిబ్బన్లు కట్టుకుని ధర్నా నిర్వహించారు. యూనియన్ నాయకులు లోవ కుమారి, వరలక్ష్మి, నాగరత్నం, సలోమని, జాలామణి, రామలక్ష్మి, తులసి, లావణ్య, సీత, లక్ష్మీదుర్గ, శ్యామల, సిఐటియు నాయకులు క్రాంతి కుమార్ పాల్గొన్నారు. **ఏలేశ్వరం** ప్రత్తిపాడులో మానవహారం, ఏలేశ్వరం తాసిల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. సిఐటియు నాయకుడు రొంగల ఈశ్వరరావు మాట్లాడారు. మంగ లక్ష్మీకాంతం, అప్పలరాజు, పార్వతి, సత్య, సిహెచ్ వెంకటలక్ష్మి, కె.భవాని, రమ పాల్గొన్నారు. **కరప** తహశీల్దారు కార్యాలయం వద్ద ధర్నా చేశారు. రెడ్డి వెంకటలక్ష్మి, కుంచే సత్య, పోలినాటి విజయ కుమారి, పెదపూడి శివ దుర్గ, ఆచంట వెంకటలక్ష్మి, కె.శాంతకుమారి, గాదంశెట్టి దేవి, సూరంపూడి మహాలక్ష్మి పాల్గొన్నారు. **గొల్లప్రోలు** తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. సత్యవతి, ఉమాదేవి, నాగమణి, దుర్గ, సత్యవతి పాల్గొన్నారు. **పెదపూడి** సిఐటియు నాయకురాలు రాజేశ్వరి ఆధ్వర్యంలో తహశీల్దారు కార్యాలయం వద్ద ధర్నా చేశారు. యూనియన్ నాయకులు వి.ఉమావతి, కె.వీరలక్ష్మి, విజయలక్ష్మి, తెల్లమ్మ, జి.ఈశ్వరమ్మ, రోజా, సత్యవతి తదితరులు పాల్గొన్నారు.


కరపలో..



తాళ్లరేవులో..



కాకినాడలో అర్బన్ తహశీల్దారు కార్యాలయం వద్ద ఆశా వర్కర్ల ధర్నా

కార్టూన్'నిజం'



అరెస్టు కాకుండా ఆయనకు కేంద్రం నుంచి భరోసా ఉంది.. మనకేదీ.? భరోసా..!!

రజకుల ఆస్తులకు రక్షణ కల్పించాలి

ప్రజాశక్తి-కాకినాడ

రాష్ట్రవ్యాప్తంగా రజక వృత్తిదారులకు చెందిన ఆస్తులు అన్యాక్రాంతమవుతున్నాయని వాటికి రక్షణ కల్పించాలని, రజకులకు ఉపాధి, విద్యా, ఉద్యోగ అవకాశాల్లో సరైన ప్రాతినిధ్యం కల్పించాలని ఎపి రజక వృత్తిదారుల సంఘం నాయకులు డిమాండ్ చేశారు. కాకినాడలోని సుందరయ్య భవనంలో శుక్రవారం సంఘం ఆరో జిల్లా మహాసభల్లో సంఘం జిల్లా అధ్యక్షుడు కోనేటి రాజు మాట్లాడారు. రజకుల సమస్యలు పేరుకు పోయాయని, తమకు అన్యాయం జరుగుతున్నా రాష్ట్ర ప్రభుత్వం ఉదాసీనంగా వ్యవహరిస్తోందన్నారు. కుటుంబ పోషణ, ఉపాధి నిమిత్తం వేరే ప్రాంతాలకు వలస పోతున్నారని వాటిని అరికట్టాలని సూచించారు. రాష్ట్రంలో సుమారుగా 25 లక్షల రజక కుటుంబాలు ఉన్నాయని వారికి విద్య, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లేకపోవడంతో బతుకుదెరువు చాలా కష్టతరంగా మారిందన్నారు. తమ హక్కుల కోసం, జీవోల అమలు కోసం ఉద్యమ చేయాలని కోనేటి రాజు పిలుపునిచ్చారు. సంఘం రాష్ట్ర కార్యదర్శి మున్నూరు భాస్కరయ్య మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం రజకుల అభివద్ధికి గతంలో ఫెడరేషన్ ఏర్పాటు చేసిందని దాన్ని ఇప్పుడు కార్పొరేషన్‌గా మార్చినా ఏ ఒక్కరికీ రుణాలు అందించకపోగా ఉపాధి చూపించలేదన్నారు. కార్పొరేషన్ ఏర్పాటు చేసి చైర్మన్, డైరెక్టర్లును నియమించినా వారు రుణాలు ఇప్పించిన దాఖలాలు లేకపోగా ఉత్సవ విగ్రహాలుగా మారారన్నారు. మడక రాజు, రజక నాయకులు కాకినాడ రామారావు, కె.నాగేశ్వరరావు, కె.మాణిక్యం, ఎవిడి మెంటారావు, ఎం.ఈశ్వరరావు, గొల్తి సత్యనారాయణ, పోలేపల్లి నారాయణ, రాజు, చంటి, రాజశేఖర్, అజయ్, కె.రామకృష్ణ, చోడవరపు సత్యనారాయణ పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న సంఘం అధ్యక్షుడు రాజు

ఎపిపిగా కామేశ్వరరావు

పెద్దాపురం : పెద్దాపురం సివిల్ కోర్టులో అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా రాగం కామేశ్వరరావు నియమితులయ్యారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ పెద్దాపురం కోర్టులో 15 సంవత్సరాలుగా ప్రాక్టీస్ చేస్తున్నట్టు చెప్పారు. ఆయనను బార్ అసోసియేషన్ అధ్యక్షుడు వేదుల సుబ్రహ్మణ్యం అభినందించారు.

10, 11న కౌలు రైతుల తరగతులు

కాజులూరు : ఈ నెల 10, 11న భీమవరంలో నిర్వహిస్తున్న కౌలు రైతుల శిక్షణ తరగతులను విజయవంతం చేయాలని సంఘం జిల్లా కార్యదర్శి వల్లు రాజబాబు కోరారు. శుక్రవారం మండలంలోని కాజులూరు, శీల, చేదువాడ, మంజేరు, దుగ్గుదుర్రు, కోలంక, పల్లిపాలెం గ్రామాల్లో రాజబాబు పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భీమవరంలోని క్లాత్ మర్చంట్ అసోసియేషన్ భవనంలో శిక్షణ తరగతులను ఏర్పాటు చేసినట్టు తెలిపారు. భవిష్యత్తు కర్తవ్యాలపై చర్చిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కురుపుడి భూచక్రం, బుడితి ప్రభాకర్, సత్యనారాయణ, బోండా ప్రసాద్, నందికొళ్ల సత్తిబాబు పాల్గొన్నారు.

బిజెపి ప్రభుత్వాన్ని గద్దె దింపాలి

ప్రజాశక్తి-కాకినాడ

దేశంలో 75 లక్షల పైగా ఉన్న ఇపిఎఫ్ పెన్షనర్ల సమస్యలు పరిష్కరించని బిజెపి ప్రభుత్వాన్ని రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో గద్దె దింపాలని ఎపిఆర్‌పిఎ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.సత్తిరాజు పిలుపు ఇచ్చారు. శుక్రవారం స్థానిక ఇపిఎఫ్ కార్యాలయం ఎదురుగా బోటు క్లబ్ వద్ద ఐదో రోజు రిలే నిరాహార దీక్షల ముగింపులో ఆయన మాట్లాడారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం గడిచిన 10 సంవత్సరాల కాలంలో ఇపిఎఫ్ పెన్షనర్ల సమస్యలు ఏ ఒక్కటి పరిష్కారం చేయలేదన్నారు. ఆర్థిక లేమి పేరుతో తప్పించుకునే ప్రయత్నం చేస్తోందన్నారు. ఆర్‌టిసి రిటైర్డ్ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షులు బి.రామారావు మాట్లాడుతూ కార్మికులు తమ వేతనాల నుంచి చెల్లించిన కేంద్ర ప్రభుత్వం రూ.కోట్లు నిల్వ ఉన్నాయన్నారు. కార్మికులు ఇపిఎఫ్‌కు చెల్లించిన కంట్రిబ్యూషన్ తిరిగి పొందని సొమ్ము రూ.40 వేల కోట్లు ఖాతాలో ఉన్నాయని వాటిని అర్హులైన వారికి వెంటనే పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. యూనియన్ ప్రధాన కార్యదర్శి వై.త్రిమూర్తులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం పెన్షనర్ల పట్ల నిర్లక్ష్య ధోరణి వీడి సానుభూతితో సమస్యలు పరిష్కరించాలని కోరారు. అనంతరం ఇపిఎఫ్ఒ కార్యాలయంలో విజ్ఞాపన పత్రాన్ని అందించారు. మిట్ట రామారావు మాట్లాడారు. సిఐటియు కాకినాడ రూరల్ కార్యదర్శి మేడిశెట్టి వెంకటరమణ, జిల్లా అధ్యక్షుడు కె.రమణమూర్తి, రాష్ట్ర కోశాధికారి సిహెచ్.సత్యనారాయణ రాజు, జిల్లా కార్యదర్శి యుఎస్‌ఎన్.రెడ్డి, జార్జి బర్నబాస్, బుర్ర సత్యనారాయణ, కెఆర్‌కె.పరమహంస, మోహన మురళి, రామకృష్ణ , వైఎస్.నారాయణ, వి.రామదాసు పాల్గొన్నారు.



రిలే దీక్షలో పాల్గొన్న ఇపిఎఫ్ పెన్షనర్లు

నేరాలు ఘోరాలు

గోడ మధ్యలో ఇరుక్కుని వ్యక్తి మృతి

ప్రజాశక్తి - యానాం

యానాం పరిధిలోని స్థానిక సుబ్రమణ్య భారతి వీధిలో పశువుల ఆసుపత్రి సమీపంలో గురువారం రాత్రి ఒక వ్యక్తి తన స్వగృహం గోడ మధ్యలో ఇరుక్కుని దుర్మరణం చెందాడు. శుక్రవారం ఉదయం ఇంటి పక్కన ఉన్న స్థానికులు చూసి పోలీసులకు సమాచారం అందించారు. ఎస్ఐ శేరు నూకరాజు తెలిపిన వివరాల ప్రకారం..సుబ్రహ్మణ్య భారతి వీధిలో ఉన్న గీదా శివ సుబ్రహ్మణ్యం (38) మద్యం సేవించి తన ఇంటి పైన గోడపై రోజూ పడుకునేవాడు. గురువారం రాత్రి ఒంటిగంట సమయంలో పడుకున్న శివ జారి తన ఇంటి గోడ పక్కింటి గోడ మధ్యలో ఇరుక్కుపోయి మరణించాడు.

సచివాలయ ఉద్యోగులపై దాడి

ప్రజాశక్తి-పిఠాపురం

పట్టణంలోని స్థానిక జగ్గయ్య చెరువులో 11వ వార్డు సచివాలయంలో వెల్ఫేర్ అసిస్టెంట్ రాంప్రసాద్, మహిళా కానిస్టేబుల్ సంధ్యారాణిపై ఇద్దరు మహిళలు, ఒక వ్యక్తి దాడి చేశారు. సచివాలయంలో ఇళ్ళ పట్టాల రిజిస్ట్రేషన్ ప్రక్రియ ఆన్లైన్ సమస్యలు తలెత్తిసర్వర్ నెమ్మదిగా ఉండడంతో రిజిస్ట్రేషన్ కోసం సచివాలయం దగ్గర ఎక్కువ సమయం పడిగాపులు కాయాల్సి వస్తోంది. ఈ నేపథ్యంలో శుక్రవారం జగ్గయ్యచెరువు ప్రాంతానికి చెందిన భవాని సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్ రాంప్రసాద్పై కోపోద్రేకానికి గురైంది. అక్కడే ఉన్న మహిళా కానిస్టేబుల్ సంధ్యారాణి మందలించే ప్రయత్నం చేస్తే ఆమె పైన దూషణకు దిగింది. ఇంతలో ఆమె సోదరుడు తేజ వచ్చి సచివాలయ ఉద్యోగి రాంప్రసాద్పై చేయి చేసుకున్నాడు. దీంతో ఇరు వర్గాల మధ్య తోపులాట జరిగి గాయాలయ్యాయి. దీంతో సచివాలయ ఉద్యోగులు తమపై దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని పట్టణ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసినట్టు ఎస్ఐ మురళీమోహన్ తెలిపారు.

రైతు సంక్షేమానికి ప్రభుత్వం కృషి

ప్రజాశక్తి-పిఠాపురం

రైతు సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం ఎంతో కృషి చేస్తోందని ఎపి వ్యవసాయ సలహాదారు ఇ.తిరుపాల్ రెడ్డి అన్నారు. శుక్రవారం జల్లూరు గ్రామాన్ని ఆయన సందర్శించారు. ఇకెవైసి, పంట నమోదు వివరాలను అడిగి తెలుసుకున్నారు. పంట నమోదు ప్రక్రియ వంద శాతం పూర్తయిందని ఇకెవైసి ప్రక్రియ 15 నాటికి పూర్తి చేస్తామని ఎడిఎ స్వాతి తెలిపారు. గ్రామ సచివాలయ వ్యవసాయ సహాయకులు ఆర్బికెలో భాగంగా సిహెచ్సి గ్రూపులకు కాక విడివిడిగా రైతులకు కూడా అందించాలని కోరారు. ఈ సందర్భంగా తిరుపాల్ రెడ్డి మాట్లాడుతూ రైతు సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. రైతులకు వివిధమైన పనిముట్లు అందజేయాలంటూ ప్రభుత్వానికి నివేదిస్తామని తెలిపారు. ఆయన వెంట మండల వ్యవసాయ శాఖాధికారి ఎ.అప్పారావు, విఎఎ మణికంఠ తదితరులు పాల్గొన్నారు.

మహిళా హక్కులపై అవగాహన

ప్రజాశక్తి-గండేపల్లి

సూరంపాలెం ఆదిత్య ఫార్మసీ కళాశాలలో శుక్రవారం మహిళా హక్కులపై అవగాహన సదస్సు నిర్వహించారు. ప్రముఖ న్యాయవాది సోనియా మడికి పాల్గొని సమాజంలో మహిళలు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలు, వాటి పరిష్కారం లక్ష్యంగా ప్రసంగించారు. మహిళలు సవాళ్లను అధిగమించడానికి, వారి హక్కులను పొందడానికి, సహాయపడటానికి ఆచరణాత్మక మార్గదర్శనం, వ్యూహాలను అందించారు. విద్యార్థులకు విలువైన సలహాలు అందిస్తూ, ఫిర్యాదులను సమర్థవంతంగా ఎదుర్కోవడంలో ఆమె తన వృత్తిగత జీవితంలో ఎదురైన కొన్ని సంఘటనలను వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ డి.సతీష్ కుమార్, జి.శిరీష, సిహెచ్.లక్ష్మీ మాధవి పాల్గొన్నారు.

ఏడుకొండలుకు ఘన సత్కారం

ప్రజాశక్తి - తాళ్లరేవు

విశ్వజన కళా మండలి జిల్లా అధ్యక్షునిగా పలు సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించి రాష్ట్ర అధ్యక్షునిగా ఎన్నికైన వడ్డే ఏడుకొండలును మండల దళిత యునైటెడ్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా సత్కరించారు. స్థానిక అంబేద్కర్ భవనంలో ఎండియుడబ్ల్యుఎ అధ్యక్షుడు పెయ్యల రమేష్ ఏడుకొండలును పూలమాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆర్గనైజర్ రెడ్డి గిరిబాబు, వాసపల్లి చిరంజీవి, విప్పర్తి శ్రీనివాస్, తాడి షణ్ముఖ రావు, చెల్లి దాసు, పంతగడ నాగేశ్వరరావు, రామకృష్ణ, వెంకటరమణ, లోవరాజు, జక్కల చిన్నారి పాల్గొన్నారు.

ఆసరా చెక్కుల అందజేత

ప్రజాశక్తి-ప్రత్తిపాడు

ప్రత్తిపాడు మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో వైసిపి నియోజకవర్గ కో ఆర్డినేటర్ వరుపుల సుబ్బారావు మహిళలకు నాలుగో విడత ఆసరా చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్ ఎన్నికల హామీలో భాగంగా డ్వాక్రా మహిళల రుణమాఫీ పూర్తి చేశారని చెప్పారు. ఎంఎల్ఏ అనంత ఉదయ భాస్కర్, జెడ్పిటిసి బెహరా రాజారాజేశ్వరి, ఎంపిపి గొల్ల క్రాంతి సుధాకర్, వైస్ ఎంపిపి ముమ్మన శ్రీను, బెహరా దొరబాబు పాల్గొన్నారు.

వైద్య సేవలకు అధిక ప్రాధాన్యత

ప్రజాశక్తి - పెద్దాపురం

ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ప్రజా వైద్య సేవలకు అధిక ప్రాధాన్యత ఇస్తోందని, గృహ సారథుల మండల కన్వీనర్ గోపు మురళి అన్నారు. శుక్రవారం రంగరాయ మెడికల్ కళాశాల వైద్య బృందం ఫ్యామిలీ డాక్టర్ వైద్య సేవలు నిర్వహించింది. ఈ కార్యక్రమంలో నోడల్ ఆఫీసర్ డాక్టర్ బి.దేవి మాధవి, డాక్టర్ రుక్మిణి, డాక్టర్ మెర్సీ దేవిస్, డాక్టర్ శ్రావణి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ప్రథమ చికిత్సపై శిక్షణ

ప్రజాశక్తి - కాకినాడ

స్థానిక ఆదిత్య డిగ్రీ కళాశాలలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో విద్యార్థులకు శిక్షణ ఇచ్చినట్లు ఆదిత్య డిగ్రీ, పిజీ కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బి.ఇవిఎల్ నాయుడు తెలిపారు. రెడ్ క్రాస్ సొసైటీ ఫీల్డ్ ఆఫీసర్ మల్లేశ్వరరావు సిపిఆర్, చోకింగ్, కట్టు కట్టడం, ప్రమాద స్థలం నుండి బాధితులను తరలించే విధానం, విద్యుత్, అగ్ని ప్రమాదాల బాధితులను ఎలా సంరక్షించుకోవాలనే జాగ్రత్తలపై శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ సత్యనారాయణ, ఇన్ఛార్జి మూర్తి, నోడల్ ఆఫీసర్ తేజేశ్వరరావు, దివాకర్ రావు పాల్గొన్నారు.

శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకోవాలి


జెవివి యాత్రలో మాట్లాడుతున్న వక్తలు

ప్రజాశక్తి-కాకినాడ ప్రతినిధి

సమాజంలోని ప్రతి ఒక్కరు శాస్త్రీయ దక్పథాన్ని అలవర్చుకోవాలని జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మురళీధర్, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కెఎంఎంఆర్ ప్రసాద్, వి.శ్రీరామారావు అన్నారు. జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి సైన్స్ కళా యాత్ర ఫిబ్రవరి 5 నుంచి 15 వరకు శ్రీకాకుళం నుంచి అనంతపురం వరకు నిర్వహిస్తున్నారు. గురువారం రాత్రి కాకినాడ చేరుకున్న యాత్రకు స్థానిక జెవివి నాయకులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు, ప్రజా సంఘాల నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ యాత్రలో భాగంగా 15 మందితో కూడిన కళా బృందం కాకినాడ బాలాజీ చెరువు సెంటర్లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వివిధ ప్రదర్శనలు నిర్వహించారు. వివిధ కళారూపాలు, నాటికలు, పాటలు, నృత్య రూపాలు, మ్యాజిక్ షో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ప్రభాకర వర్మ, పెన్షనర్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.సత్తిరాజు, జి.వర్మ, కన్నబాబు, ప్రజా సంఘాల నాయకులు మార్ని జనకేరామయ్య, చెదిరి, రామేశ్వరరావు, బివివి సత్యనారాయణ, జెవివి జిల్లా నాయకులు వి.సత్యనారాయణ రెడ్డి, నానిబాబు, పావని, సతీష్ పాల్గొన్నారు.

మహిళల ఆర్థికాభివృద్ధికి చేయూత

ప్రజాశక్తి - పెద్దాపురం, సామర్లకోట

మహిళల ఆర్థికాభివృద్ధికి ఆసరా చేయూత ఎంతో ఉపయోగపడుతుందని వైసిపి నియోజకవర్గ ఇన్ఛార్జి దవులూరి దొరబాబు అన్నారు. కాండ్రకోట, మర్లావ, తూర్పు పాకలు, ఉలిమేశ్వరం, గుడివాడ, సిరివాడలో డ్వాక్రా మహిళలకు మంజూరైన ఆసరా నాలుగో విడత చెక్కుల పంపిణీ సభలో ఆయన మాట్లాడారు. జెడ్పిటిసి గవరసాన సూరిబాబు, ఎంపిపి పెంకే సత్యవతి, వైస్ ఎంపిపి మిరియాల రాజా, పలువురు సర్పంచులు, నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

మహిళల సంక్షేమ లక్ష్యంగా సిఎం జగన్ అధికారం చేపట్టిన నాటినుండి కృషి చేస్తున్నారని వైసిపి పెద్దాపురం నియోజకవర్గ ఇన్ఛార్జి దవులూరి దొరబాబు పేర్కొన్నారు. సామర్లకోట మండలంలోని పెదబ్రహ్మదేవం, జి.మేడపాడులో వైయస్సార్ ఆసరా నాలుగో విడత నిధులు పంపిణీ కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా దవులూరి దొరబాబు మాట్లాడారు. ఈ కార్యక్రమాల్లో ఎంపిపి బొబ్బరాడ సత్తిబాబు, సర్పంచులు సత్యనారాయణ, పటాని దేవి, సీనియర్ మలకల సూర్యారావు పాల్గొన్నారు.

మామిడాడలో టిడిపి ఇంటింటా ప్రచారం

ప్రజాశక్తి-జగ్గంపేట

మండలంలోని మామిడాడలో టిడిపి నాయకులు శుక్రవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. పార్టీ జిల్లా అధ్యక్షుడు జ్యోతుల నవీన్ కుమార్ కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కిర్లంపూడి జెడ్పిటిసి తోట రవి, తోట గాంధీ, కోర్పు సాయి తేజ, అడబాల వెంకటేశ్వరరావు, జీను మణిబాబు, వీరం రెడ్డి కాశి బాబు, అనుకుల శ్రీకాంత్, బుర్రి సత్తిబాబు, బస్వా చిన్న బాబు, తూము కుమార్, పైడిపాల సూరిబాబు, అడబాల బాపన్నదొర, కందుల విజయ్, కందుల వినయ్, బస్వా వీరబాబు, జ్యోతుల రాంబాబు, దాసరి సీతారామయ్య, కురుకూరి వీర వెంకట చౌదరి, సుంకపల్లి వీర వెంకట సత్యనారాయణ, జ్యోతుల సత్యమూర్తి పాల్గొన్నారు.

ఆక్రమణలపై కమిషనర్కు ఫిర్యాదు

ప్రజాశక్తి -సామర్లకోట

సామర్లకోట మున్సిపాలిటీ పరిధిలో పెరుగుతున్న ఆక్రమణలను తొలగించి, ప్రభుత్వ స్థలాలకు రక్షణ కల్పించాలని ఆలిండియా మాదిగ డెవలప్మెంట్ సమితి అధ్యక్షుడు కాపవరపు కుమార్ మున్సిపల్ కమిషనర్ జె.రామారావుకు ఫిర్యాదు చేశారు. శుక్రవారం ఆయన మున్సిపల్ కమిషనర్ను కలిసి పట్టణంలో ఎంపిడిఒ కార్యాలయం వెనక, ప్రభుత్వ ఆసుపత్రి ఆనుకుని జరిగిన ఆక్రమణలను ప్రభుత్వ స్థలాలను యథేచ్ఛగా ఆక్రమించు కుంటున్నందున రానున్న రోజుల్లో సామాజిక కార్యక్రమాలకు ఉపయోగించు కునేందుకు స్థలాలు దొరకని పరిస్థితులు ఏర్పడతాయన్నారు.

శంకుస్థాపనలు కాదు నిర్మాణాలేవీ..

ప్రజాశక్తి-ప్రత్తిపాడు

నియోజకవర్గంలో శిథిలావస్థకు చేరుకున్న రోడ్లకు శంకుస్థాపనలు చేయడం కాదని నిర్మాణాలు చేపట్టాలని టిడిపి ప్రతిపాదిత ఇన్ఛార్జి వరుపుల సత్యప్రభ డిమాండ్ చేశారు. శుక్రవారం ప్రత్తిపాడు టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. శంఖవరం మండలం పెదమల్లాపురం రహదారి నిర్మాణాలు కోరుతూ తాను పాదయాత్ర చేస్తానని ప్రకటించడంతో వైసిపి ఇన్చార్జ్ వరుపుల సుబ్బారావు కొబ్బరికాయ కొట్టి హడావిడిగా శంకుస్థాపన చేసినట్లు, ఈ రహదారికి గతంలో సిట్టింగ్ ఎంఎల్ఎ పర్వత పూర్ణచంద్ర ప్రసాద్ కూడా గతంలో శంకుస్థాపన చేశారన్నారు. శంకుస్థాపనలతో ప్రజలను మభ్య పెట్టకుండా శిథిలావస్థకు చేరుకున్న రోడ్లన్నీ నిర్మించాలని ఆమె డిమాండ్ చేశారు. 15 రోజుల్లో రోడ్డు నిర్మాణాలు చేపట్టకుంటే ఉద్యమం తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. బద్ది రామారావు, వెన్న ఈశ్వరుడు, పర్వత సురేష్, శీర్ల వెంకట సుభాష్, బద్ది రామకృష్ణ ఉన్నారు.

కలెక్టర్ను కలిసిన డిఇఒ

ప్రజాశక్తి-కాకినాడ

సాధారణ బదిలీల్లో భాగంగా ప్రకాశం జిల్లా డిఇఒగా పని చేస్తున్న పిల్లి రమేష్ కాకినాడ జిల్లా నూతన డిఇఒగా శుక్రవారం బాధ్యతలు తీసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ డాక్టర్ కృతికా శుక్లా, జాయింట్ కలెక్టర్ సివి.ప్రవీణ్ ఆదిత్య, డిఆర్ఒ డి.తిప్పేనాయక్ను మర్యాదపూర్వకంగా కలిశారు.

తహశీల్దార్ను కలిసిన ఎస్ఐ

ప్రజాశక్తి-గండేపల్లి

ఇటీవల బదిలీలపై వచ్చిన నూతన తహశీల్దార్ కె.చిరంజీవిని స్థానిక ఎస్ఐ ఎన్.రామకృష్ణ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో కలిసి ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా తగు సూచనలు సలహాలు చెప్పారు. ఆయన వెంట ఎఎస్ఐ చంద్రశేఖర్ సిబ్బంది పాల్గొన్నారు.

120 కుటుంబాలకు బియ్యం పంపిణీ

ప్రజాశక్తి - పెద్దాపురం

స్థానిక రాజు గారి వీధిలోని ఆర్యవైశ్య సేవా సంఘ భవనంలో ఆర్యవైశ్య సేవా సంఘం ఆధ్వర్యంలో 120 పేద కుటుంబాల వారికి ఒక్కొక్కరికి 20 కేజీలు చొప్పున బియ్యం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘ అధ్యక్షులు మట్టే శ్రీనివాసరావు, శ్రీరామ్ ప్రకాష్, వేమూల రామకృష్ణ, అద్దేపల్లి చిన్నబాబు, బొండాడ పెదబాబు, గ్రంధి గోపాలం, తమ్మన మైనర్ బాబు, మండపల్లి భాస్కరరావు, దేవత రాజేష్, బొండాడ సత్య, పెనుగొండ వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

న్యాయ సంహిత చట్టం రద్దు చేయాలి

ప్రజాశక్తి-కాకినాడ

దేశంలో అతిపెద్ద సంఖ్యలో ఉపాధి కల్పిస్తున్న రవాణా రంగాన్ని పూర్తిగా దెబ్బతీసి కార్పొరేట్లకు ధారాదత్తం చేయడానికి కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన భారత న్యాయ సంహిత చట్టాన్ని రద్దు చేయాలని ఆలిండియా రోడ్ ట్రాన్స్పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ డిమాండ్ చేసింది. శుక్రవారం సిఐటియు జిల్లా అధ్యక్షులు దువ్వా శేష బాబ్జి అధ్యక్షతన సుందరయ్య భవన్లో వివిధ ట్రాన్స్పోర్ట్ యూనియన్ల నాయకులతో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శేష బాబ్జి మాట్లాడుతూ 1988లో మోటారు వాహన చట్టం తీసుకొచ్చారని తెలిపారు. ఆ చట్టాన్ని ఎటువంటి సమీక్ష చేయకుండానే 2019లో మోటారు వాహన సవరణ చట్టం తీసుకొచ్చారని తెలిపారు. రోడ్ సేఫ్టీ పేరుతో, ప్రమాదాల నివారణ పేరుతో రవాణా రంగ డ్రైవర్లకు సంవత్సరాల తరబడి శిక్షలు, రూ.లక్షల జరిమానాలు ఈ చట్టంలో ఉన్నాయన్నారు. దీనికి వ్యతిరేకంగా జరిగిన ఉద్యమ ఫలితంగా ఆ చట్టం నిలిపివేయబడిందన్నారు. తాజాగా కేంద్ర ప్రభుత్వం భారత న్యాయ సంహిత చట్టం పేరుతో మరోసారి రవాణా రంగ కార్మికులపై దాడి మొదలుపెట్టిందన్నారు. దీనివల్ల డ్రైవర్లకు 10 ఏళ్లకు పైగా జైలు శిక్ష, రూ.పది లక్షల పైగా జరిమానా విధిస్తారన్నారు. ప్రభుత్వ అసలు ఉద్దేశం ప్రమాదాలను నివారించడం కాదని రవాణా రంగాన్ని పూర్తిగా కార్పొరేట్లకు అప్పగించడమేనని విమర్శించారు. దేశవ్యాప్తంగా అన్ని రంగాల వాహనాల డ్రైవర్లు, యజమానులు ఏకమై ఫిబ్రవరి 16న దేశవ్యాప్త ట్రాన్స్పోర్ట్ బంద్కు పిలుపునిచ్చారని తెలిపారు. ఈ సమావేశంలో పలు యూనియన్ల నాయకులు బి.సత్యనారాయణ, ఎస్.చంద్రశేఖర్, తాతపూడి మూర్తి, ఎంవి రమణ, కె.సత్తిబాబు, లోవరాజు, గుండుబోగుల శ్రీనివాస్, వై.వీరభద్రరావు, కె.శ్రీనివాసరావు, కె.సాయిరాం, రాజ్కుమార్, సిహెచ్.రాంబాబు పి.రాజబాబు, ఎం.రామకృష్ణ, వి.ఎల్.నారాయణ, సిఐటియు నాయకులు పలివెల వీరబాబు, మలకా వెంకటరమణ, మేడిశెట్టి వెంకటరమణ, టి.రాజా పాల్గొన్నారు.

ప్రజారోగ్య రక్షణకు ఉచిత వైద్య శిబిరాలు

ప్రజాశక్తి-కాకినాడ

కాకినాడ జిల్లాలోని ప్రజారోగ్య పరిరక్షణ లక్ష్యంగా జిల్లావ్యాప్తంగా ఉచిత వైద్య శిబిరాలను నిర్వహిస్తున్నామని సానా సతీష్ బాబు ఫౌండేషన్ ప్రతినిధులు తెలిపారు. కాకినాడ నగర పరిధిలోని పదో వార్డు దుమ్ములపేటలో శుక్రవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. చిన్న రామాలయం వద్ద నిర్వహించిన శిబిరానికి ప్రజల నుంచి విశేష ఆదరణ లభించింది. వైద్యులు వారికి ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. ఆరోగ్య పరిరక్షణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పలు సలహాలు, సూచనలను అందించారు. సానా సతీష్ బాబు ఫౌండేషన్ చొరవ పట్ల స్థానికులు ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ ప్రతినిధులు మాట్లాడుతూ జిల్లాలోని ప్రతి ఒక్కరి ఆరోగ్య పరిరక్షణ జరిగినప్పుడే నిజమైన తమ లక్ష్యం నెరవేరుతుందని అన్నారు. లక్ష్య సాధన కోసం తాము సానా సతీష్ బాబు మార్గదర్శనంలో పని చేస్తున్నామని తెలిపారు.

మహిళలకు అనేక సంక్షేమ పథకాలు

ప్రజాశక్తి-గండేపల్లి

ఇచ్చిన హామీలతో పాటు అనేక సంక్షేమ పథకాలు అందించిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్.జగన్దీ అని వైసిపి జగ్గంపేట ఇన్ఛార్జి తోట నరసింహం అన్నారు. శుక్రవారం మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో నాలుగో విడత ఆసరా చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. మండలంలో 1,189 గ్రూపులకు 11,890 మందికి రూ.8 కోట్ల 83 లక్షల చెక్కును ప్రజా ప్రతినిధులు డ్వాక్రా సంఘాల సభ్యులతో కలిసి నరసింహం ఆవిష్కరించారు. అనంతరం మహిళలకు ఆసరా చెక్కును అందించారు. యువ నాయకుడు తోట రామ్జీ, ఎంపిపి చలగళ్ల దొరబాబు, రామకుర్తి శ్రీరామచంద్రమూర్తి, కుంచే చినబాబు, ఒబిన్ని వీరబాబు, పరిమి వెంకటేశ్వరరావు, తాళ్లూరి మధు కుమార్, సానిపిని తారకం, తొండపు రమణారెడ్డి, కోర్పు దుర్గాప్రసాద్, ములంపాక సురేష్, మద్దిపట్ల రామకృష్ణ, ఎన్.హనుమంతరావు పాల్గొన్నారు.

జాతీయ రహదారుల నిర్మాణ పనులపై సమీక్ష

కాకినాడ : సాగరమాల ప్రాజెక్టు కింద జిల్లాలో చేపట్టిన జాతీయ రహదారుల నిర్మాణ పనులు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ కృతికాశుక్లా అధికారులను ఆదేశించారు. సాగరమాల ప్రాజెక్టు కింద చేపట్టిన జాతీయ రహదారుల పనుల పురోగతిపై శుక్రవారం కలెక్టరేట్లో కలెక్టర్ కృతికా శుక్లా, జాయింట్ కలెక్టర్ సివి.ప్రవీణ్ ఆదిత్య, ఎన్హెచ్, కాకినాడ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ, ఇరిగేషన్, డ్రైయిన్స్, విద్యుత్ తదితర శాఖల అధికారులతో కలిసి సమీక్ష నిర్వహించారు. జాతీయ రహదారి ప్రాజెక్టు పనులు సజావుగా జరిగేందుకు పర్యవేక్షణ చేయాలని స్పష్టం చేశారు.

తాత్విక జీవన విధానం ఎంతో అవసరం

ప్రజాశక్తి-పిఠాపురం

మానవుడికి తాత్విక జీవన విధానం ఎంతో అవసరం విశ్వ విజ్ఞాన ఆధ్యాత్మిక పీఠం పీఠాధిపతి డాక్టర్ ఉమర్ ఆలీషా అన్నారు. శుక్రవారం ఆశ్రమ ప్రాంగణంలో 3 రోజులు పాటు నిర్వహించే పీఠం 96వ వార్షిక మహా జ్ఞాన సభలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆలీషా మాట్లాడుతూ తన జీవన పయనంలో అనేక ఒత్తిళ్లు, సందేహాలు, అలజడి, అశాంతి, సమస్యలతో జీవన వ్యవస్థను అస్తవ్యస్తం చేసుకుంటున్న మానవుడు తన మనస్సును ఆధ్యాత్మిక పరమైన కోణంలో తీర్చి దిద్దుకోగలిగితే వాటిన్నింటినీ పరిష్కరించుకునే అవకాశం కలుగుతుందని తెలిపారు. తాత్విక జీవన విధానం ఈనాటి మానవాళికి ఎంతో అవసరం అని పేర్కొన్నారు. వందలాది సంవత్సరాలుగా ఆధ్యాత్మిక తత్వ ప్రబోధం, సామాజిక సేవలను నిర్వహిస్తూ మతసామరస్య సదస్సులతో మానవతా విలువల పరిరక్షణ కొరకు పాటు పడుతున్న పీఠం విశ్వ విజ్ఞాన విద్య ఆధ్యాత్మిక పీఠం అని అన్నారు. ప్రముఖ సాహితీవేత్త బి.రామబ్రహ్మం, రాష్ట్రీయ సంస్కృత విశ్వ విద్యాలయ ఆచార్య ఎ.సచ్చిదానంద మూర్తి మాట్లాడారు. విజ్ఞానాన్ని, ఆధ్యాత్మికతను శిష్యులకు అందిస్తున్న మహోన్నత పీఠం అని అన్నారు. పీఠాన్ని దర్శించుకున్న వారిలో మాజీ ఎంఎల్ఎ ఎస్వివిఎస్ఎన్.వర్మ, సిఐ శ్రీనివాసు, ఉమర్ ఆలీషా సాహితీ సమితి అధ్యక్ష కార్యదర్శులు మురళీకృష్ణ, సురేష్ చంద్రజి, భవర్ లాల్ జైన్, పీఠం కన్వీనర్ పేరూరి సూరిబాబు, పీఠం మీడియా కన్వీనర్ ఆకుల రవితేజ తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా చొల్లంగి తీర్థం

ప్రజాశక్తి - తాళ్లరేవు, కరప

మండలంలోని చొల్లంగిలో అమావాస్య తీర్థం శుక్రవారం వైభవంగా జరిగింది. తెల్లవారుజాము నుంచే యాత్రికులు నదిలో స్నానాలు ఆచరించారు. శ్రీ బాలా త్రిపుర సుందరి సమేత సంగమేశ్వర స్వామిని దర్శించుకునేందుకు పోటెత్తారు. వివిధ ప్రాంతాల నుంచి అప్పన్న ఎద్దులు, చిరుబండ్లు, గ్రామదేవత గరగలతో భారీ ఊరేగింపులుగా తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. చొల్లంగి బూరెల చక్రధర్, గ్రామపంచాయతీ సర్పంచ్ బూరెల సూర్య ప్రభావతి, బూరెల వెంకటరాజు తదితరుల ఆధ్వర్యంలో భారీ అన్నదానం చేశారు. సుమారు 10 వేల మందికి పైగా అన్నదానంలో పాల్గొన్నారు.కాకినాడ రూరల్ సిఐ పి.శ్రీనివాస్ నేతత్వంలో పోలీసులు బందోబస్తు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వార సూర్యకుమారి, బూరెల నాగేశ్వరరావు, కొప్పిశెట్టి సూరిబాబు, తణుకు రాంబాబు, ర్యాలీ తాతాజీ, కనకాల లోవరాజు, ఏనుగుల పెద్దరాజు, కనకాల సిద్ధిశేషారావు, పెదబాబు, మందాల సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

కరప మండలం ఉప్పలంక మొండి వద్ద చొల్లంగి గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ బాలా త్రిపుర సుందరి సమేత సంగమేశ్వర స్వామిని జిల్లాలో ఇతర గ్రామాల నుండి స్వామివారిని దర్శించుకునేందుకు భక్తులు తెల్లవారుజామునే క్యూలైన్లలో బారులు తీరారు. తీర్థానిక దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారులు ఆధ్వర్యంలోభక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఉచిత ప్రసాదం, తాగునీరు, వైద్య శిబిరాలు ఏర్పాటు చేశారు.


చొల్లంగి తీర్థంలో బారులు తీరిన జనం

ఘనంగా మాజీ ఎంఎల్ఎ దాట్ల సుబ్బరాజు పుట్టినరోజు

ప్రజాశక్తి - తాళ్లరేవు

మాజీ ఎంఎల్ఎ, టిడిపి ముమ్మిడివరం నియోజకవర్గ ఇన్ఛార్జి దాట్ల సుబ్బరాజు పుట్టినరోజు వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మురమళ్లలో సుబ్బరాజు స్వగృహం వద్ద జరిగిన వేడుకలకు తాళ్ళరేవు మండలం నుంచి అధిక సంఖ్యలో టిడిపి శ్రేణులు, ఇతర వర్గాల ప్రజలు పెద్ద ఎత్తున తరలి వెళ్లారు. ఈ సందర్భంగా నిర్వహించిన మెగా రక్తదాన శిబిరంలో మండలానికి చెందిన పలువురు రక్తదానం చేశారు. తెలుగు యువత రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ధూళిపూడి వెంకటరమణ (బాబి) 80వసారి రక్తదానం చేశారు. పొన్నమండ రామలక్ష్మి, వాద్రేవు వీరబాబు, మందాల గంగ సూర్యనారాయణ, టేకుమూడి లక్ష్మణరావు, మల్లాడి వరదరాజు, జవ్వాది సత్యవాణి, వెంటపల్లి ఉమామహేశ్వరి, సత్య, నడింపల్లి వినోద్, నిమ్మకాయల మూర్తి, రోటరీ బ్లడ్ బ్యాంక్ డాక్టర్ కామరాజు, కడలి శ్రీనివాస్ పాల్గొన్నారు. గోవలంకలో మాజీ ఎంపీటీసీ బోయిడి వేణు గోపాల్ ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే దాట్ల సుబ్బరాజు పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు.

యానాం ఎస్పిగా రాజశేఖరన్

ప్రజాశక్తి - యానాం

యానాం నూతన ఎస్పిగా రాజశేఖరన్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటివరకు ఎస్పిగా పని చేసిన రఘునాయగం బదిలీపై పుదుచ్చేరి వెళ్లడంతో ఆయన స్థానంలో రాజశేఖరన్ బాధ్యతలు చేపట్టారు. సిఐ షణ్ముగం, ఎస్ఐలు శేరు నూకరాజు, కట్టా సుబ్బరాజు, ఇతర పోలీస్ సిబ్బంది రాజశేఖరన్ను కలిసి అభినందించారు.

ప్రకటన

మహారాజశ్రీ కొవ్వూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

O.S. 286/2023

Between:

వాది: ముంగర నాగేశ్వరరావు

Vs

ప్రతివాది: పుల్లా లక్ష్మి, W/o. గంగరాజు, డో.నెం. 3-206, C/o. వామిశెట్టి ఇంద్రజ, రైసుమిల్లు రోడ్డు, యర్నగూడెం, దేవరపల్లి మండలం, తూ॥గో॥జిల్లా.

వాయిదా: 26-2-2024

పై నంబరు దావాను వాది, ప్రతివాదిపై ప్రోనోటు బాకీ వసూలు కొరకు పై కోర్టులో చేసియున్నారు. సదరు దావాలో ప్రతివాది కోర్టు సమన్లను, కోర్టు ద్వారా, పోస్టల్ ద్వారా ఎన్నిసార్లు పంపించియున్నను కావాలని Avoid చేయుచున్నందున పై కోర్టు వారి ఉత్తర్వులు ప్రకారం మీపై Substitute Service ద్వారా దావా సమను మరియు I.A. No. 444/2023 నోటీసు అమలు జరుపుటకు ఉత్తర్వులు జారీ చేసినందున మీరు **ది. 26-2-2024వ తేదీన ఉదయం 10.30 ని॥లకు** మీరు స్వయంగా గాని, వకీలు ద్వారా గాని పై కోర్టులో హాజరు కావలెను. లేనియెడల మీకు వ్యతిరేకంగా ఉత్తర్వులు జారీ చేయుదురు.

(By Order)

K.SANYASI RAO

Kovvur — Advocate, Kovvur

Dt. 06-02-24 — Cell: 9848871229

The Deputy Registrar of Chits/ Arbitrator at Kakinada, E.G.Dist.,

A.A.C.F. No. 26/2023

Between:

M/s. Usha Bala Chits Private Limited, (Foremerly known as Usha Bala Chits and Investments Private Limited), Rajahmundry, Represented by its Asst. Manager / Foreman, M.Narasimha Rao.

...Disputant

AND

Ch.Asirwadam & Others

...Opponents

J.Dr-4: Madakam Akkamma, W/o. B.Venkata Ramana, S.G.T, Employee, Female, age 43 years, MPP School, Rampachodavaram.

పై నెంబర్ దావాలో డిస్ప్యూటెంట్ కంపెనీ వారికి రావలసిన బాకీ **రూ. 80,863/-** కొరకు పై నెంబరు దావా దాఖలు చేసి వున్నారు. సదరు దావాలో 4వ అపోనెంట్ అయిన మీ యొక్క హాజరు నిమిత్తం ది. 20-2-2024వ తేదీకి వాయిదా అయివున్నది. పై నెంబర్ దావాలో మీకు ఆక్షేపణలు వున్న యెడల ఆరోజు అనగా **ది. 20-2-2024వ తేదీన ఉదయం 11.00 ని॥లకు** డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్, జిల్లా రిజిస్ట్రార్ వారి ఆఫీస్, కాకినాడ వారి ఎదుట హాజరై తెలియపరచవలెను. లేని యెడల మీ పరోక్షము నందు విచారించి తీర్మానించబడును.

Deputy Registrar of Chits

DISTRICT REGISTRAR OFFICE

Kakinada, E.G.Dist,

Place: Kakinada, Date: 5-2-2024

The Deputy Registrar of Chits/ Arbitrator at Kakinada, E.G.Dist.,

A.A.C.F. No. 76/2023

Between:

M/s. Usha Bala Chits Private Limited, (Foremerly known as Usha Bala Chits and Investments Private Limited), Rajahmundry, Represented by its Asst. Manager / Foreman, M.Narasimha Rao.

...Disputant

AND

Ch.Asirwadam & Others

...Opponents

J.Dr-2: Polimati Santhi Babu, S/o. Mohan Rao, Male, Employee, age 42 years, S.G.T., Bangarayya Municipal Elementary School, Vullithota Veedhi, Rajahmundry.

J.Dr-3: Racherla Vihari, S/o. Prakasam, Male, Employee, age 56 years, D.no. 2-43-2/3, Opp: Andhra Bank, Alcot Gardens, Rajahmundry.

J.Dr-4: Madakam Akkamma, W/o. B.Venkata Ramana, S.G.T, Employee, Female, age 43 years, MPP School, Rampachodavaram.

పై నెంబర్ దావాలో డిస్ప్యూటెంట్ కంపెనీ వారికి రావలసిన బాకీ **రూ. 53,653/-** కొరకు పై నెంబరు దావా దాఖలు చేసి వున్నారు. సదరు దావాలో 2వ, 3వ, 4వ అపోనెంట్స్ అయిన మీ యొక్క హాజరు నిమిత్తం ది. 20-2-2024వ తేదీకి వాయిదా అయివున్నది. పై నెంబర్ దావాలో మీకు ఆక్షేపణలు వున్న యెడల ఆరోజు అనగా **ది. 20-2-2024వ తేదీన ఉదయం 11.00 ని॥లకు** డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్, జిల్లా రిజిస్ట్రార్ వారి ఆఫీస్, కాకినాడ వారి ఎదుట హాజరై తెలియపరచవలెను. లేని యెడల మీ పరోక్షము నందు విచారించి తీర్మానించబడును.

Deputy Registrar of Chits

DISTRICT REGISTRAR OFFICE

Kakinada, E.G.Dist,

Place: Kakinada, Date: 5-2-2024

Before the Deputy Registrar of Chits/ Arbitrator at Kakinada

A.A.C.F. No. 31 of 2023

Between:

Dhanalakshmi Srinivasan Chit Funds (Andhra) Pvt. Ltd., Amalapuram Branch, Represented by its Foreman Branch Manager, Mr. Kucharlapati Naga Rajesh Kumar, S/o. Krishnam Raju.

...Disputant

AND

K.Geetha and Others ***...Opponents***

2. Parihar Harish Singh, S/o. P.Kup Singh, Hindu, aged 33 years, D.No. 10-208/1, Ravindra Raj Nagar, Konkapalli, Amalapuram Mandal, Dr. B.R.A.Konaseema District, Proprietor: M/s. Maadeepak Fashions, D.No. 7-1-96, Muslim Street, Amalapuram.

4. Tummalapalli Ganesh Kumar, S/o. T.Butchi Raju, Hindu, aged 51 years, D.No. 4-5-227/A, Sulthan Bazar, Behind Gandhithyan Mandir, Koti, Nampally, Hyderabad, Telangana State, Proprietor: M/s. S.P. Apparels, D.No. 4-5-227/A, behind Gandhi Zyan Mandir, Sulthan Bazar, Koti, Hyderabad.

...Opponents

డిస్ప్యూటెంట్ కంపెనీ వారికి రావలసిన బాకీ మొత్తం **రూ. 11,61,657/-లు** రాబట్టుకొనుటకు మీపై దాఖలు చేసిన పై నెంబరు డిస్ప్యూట్లో 2వ అపోనెంట్ మరియు 4వ అపోనెంట్ అయిన మీకు పైన తెలిపిన ఆఫీసు వారు పోస్టు ద్వారా పంపిన నోటీసులు మీరు ఉద్దేశ్యపూర్వకంగా తీసుకొనక కాలయాపన చేయుచున్నందున పైన తెలిపిన ఆఫీసు వారి ఆదేశాల ప్రకారం ఈ పేపరు ప్రకటన ద్వారా నోటీసులు ఇవ్వడం జరిగినది. కావున మీరు **ది. 20-02-2024వ తేదీన ఉదయం గం॥ 11.00లకు** మీరు స్వయంగా గాని, మీ వకీలు ద్వారా గాని హాజరై మీకు గల ఆక్షేపణలను తెలియచేయవలసి ఉన్నది. లేనిచో మీకు పరోక్షముగా తీర్మానం చేయబడునని ఇందు మూలముగా తెలియచేయడమైనది.

By order of

DEPUTY REGISTRAR OF CHITS, Kakinada

మహారాజశ్రీ కాకినాడ 6వ అదనపు జిల్లా మరియు సెషన్స్ జడ్జి వారి కోర్టులో

G.O.P.No. 61/2023

బిట్వీన్:

పెంకే రోజా శ్రీదేవి

(In the matter of minor Penkey Manikanta Sri Jayadeep, Children of (Late) Penkey Govind Kumar and Penkey Roja Sridevi of Ramanayyapeta, Kakinada, Kakinada Dist)

...Petitioner

VS

నిల్ ***...Respondent***

పై నెంబరులో తెలిపిన పిటీషనరు కుమార్డు అయిన పెంకే మణికంఠ శ్రీ జయదీప్ మైనరు అయినందున పిటీషనరుకి ఈ క్రింది తెలిపిన షెడ్యూలు దాఖలా ఆస్థిని ఆమె కుమార్డు చదువులు, తదితర ఖర్చులు నిమిత్తం అమ్ముటకు పర్మిషను ఇప్పించ వలసినదిగా పై పిటీషనరు ఈ ఒరిజినల్ పిటీషనను పై కోర్టులో దాఖలు చేయడమైనది. సదరు విషయముపైన ఎవరికైనా ఎటువంటి అభ్యంతరములు ఉన్న ఎడల **ది. 28-02-2024 సం॥రం తేదీన ఉదయం గం॥ 10:30 ని॥లకు పై కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి వారి యొక్క ఆక్షేపణలు తెలియ పరచుకొనవలెను.** లేని ఎడల పరోక్షమున తీర్మానించబడునని ఈ ప్రకటన ద్వారా శ్రీ కోర్టు వారి ఆర్డరుతో తెలియజేయడమైనది.

Schedule: Kakinada District, Kakinada Rural Mandal, Sarpavaram Sub Registry, Ramanayyapeta, Kakinada RCC Buildings, Sy.No. 27, LP No. 173/82, Plot No. 99, 280 Sq.yards of 234.117 metres, situated with the following boundaries.

EAST: 63'.0" or 19.20 metres Chaliki Swathis plot No. 98 and house.

SOUTH: 40'.0 or 12.19 metres Road.

WEST: 63'.0 or 19.20 metres K.V.V.S.S.R.S. Sarmas Plot No. 100 vacant site D.No. 1-289 nos house.

NORTH: 40'.0 or 12.19 metres, Madada Johns Moses plot No. 84, D.No. 1-293/3 house.

S.DURGARAO, Advocate

Peddapuram, Cell: 99490 91423

ప్రకటన



కీ॥శే॥ పెదపాటి మంగమ్మ (లేటు)

డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా, ఉప్పలగుప్తం మండలం, ఎస్.యానం గ్రామ కాపురస్తులు పెదపాటి బాబూరావు, S/o. సూరన్న వ్రాయించి ఇచ్చిన ప్రకటన.

నా తల్లి **పెదపాటి మంగమ్మ,** W/o. సూరన్న, ఎస్.యానం గ్రామంలో మా ఇంటి వద్ద ది. 23-2-2022 సం॥రంలో మరణించారు. వీరి మరణం నమోదు కాలేదు. ఏమైనా అభ్యంతరాలు ఉన్న ఎడల పది రోజులలో తెలియజేయగలరు.

ఇట్లు: పెదపాటి బాబూరావు

S/o. సూరన్న, ఎస్.యానం

ఉప్పలగుప్తం మండలం

సెల్: 9505710023

మహారాజశ్రీ రామచంద్రపురం ప్రిన్సిపలు జూనియర్ సివిలు జడ్జి వారి కోర్టులో

I.A. 834/2023, O.S. 282/2023

Between:

గారపాటి శ్యామలలిత **-పిటిషనర్/వాది**

AND

కలపాల వినీల్చౌదరి, వగయిరా

-రెస్పాండెంట్లు/ప్రతివాద్లు

R-1/D-1: కలపాల వినీల్చౌదరి, S/o. వెంకట రమణకుమార్, వయస్సు 30 సం॥లు, డో.నెం. 10-6-7, గాంధీపేట, మెయిన్రోడ్డు, రామచంద్రపురం, RCPM DMC.

పై నెంబరు పిటిషన్/దావాలో 1వ రెస్పాండెంటు/ ప్రతివాదికి ఎన్నిసార్లు నోటీసు/ సమన్లు పంపినను తీసుకొనక కాలయాపన చేయుచున్నందున పై కోర్టు వారి ఎదుట **ది. 04-03-2024న ఉదయం 10.30 ని॥లకు** స్వయంగా గాని, వకీలు ద్వారా గాని హాజరయి ఆక్షేపణలు తెలియచేసుకొనవలెను. లేనిచో పరోక్షమున తీర్మానించబడును.

అల్లం గనిరాజు

రామచంద్రపురం — అడ్వకేటు, రామచంద్రపురం

06-02-2024 — సెల్: 9182022951

మహారాజశ్రీ ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) కొవ్వూరు వారి కోర్టులో

E.A. 20/2019

E.P. 53/2010

O.S. 42/2016

Between:

1. కొవ్వూరి సత్తిరెడ్డి (died)
2. కొవ్వూరి వెంకట కృష్ణారెడ్డి, తండ్రి: లేటు సత్తిరెడ్డి, హిందూ, 49 సం॥లు, వ్యాపారం, సా॥ కుతుకులూరు, అనపర్తి మండలము, తూ॥గో॥జిల్లా, Anaparthi JCJC.

...Petitioner/ DHR/ Auction Purchaser

Vs

1. శ్రీమతి మేడపాటి గంగమ్మ
2. శ్రీమతి సత్తి లక్ష్మీ సువర్చల
3. శ్రీమతి సత్తి రాజ్యలక్ష్మి
4. శ్రీమతి బొమ్మారెడ్డి రుక్మిణి
5. శ్రీమతి తాడి మహాలక్ష్మి
6. శ్రీమతి కొండపు సుధారాణి
7. శ్రీమతి తేతలి నాగజ్యోతి
8. శ్రీమతి కర్రి పద్మావతి

...Respondents/ JDR's

7వ రెస్పాండెంటు:

శ్రీమతి తేతలి నాగజ్యోతి, భర్త: రవిప్రసాదరెడ్డి, హిందూ, 39 సం॥లు, ఆస్తులు, R/o. అనపర్తి (మండలము), తూ॥గో॥జిల్లా, Anaparthi JCJC.

పై నెంబరు E.A. 20/2019 పిటీషను U/Order 21 Rule 95 of C.P.C. స్వాధీనం కొరకు దాఖలు చేసియుండి సదరు పిటీషనులో 7వ రెస్పాండెంటు అయిన మీకు పై కోర్టు వారి ద్వారాను మరియు పోస్టు ద్వారాను నోటీసులు ఎన్నిమార్లు పంపించినప్పటికి మీరు సదరు నోటీసులు తీసుకొనకుండా ఉద్దేశ పూర్వకంగా కాలయాపన చేయుచూ త్రిప్పి పంపుచున్నందున పై కోర్టు వారి ఉత్తర్వులు ప్రకారము పేపరు నందు ప్రకటన ద్వారా తెలియపరచడమైనది. సదరు పిటీషనుపై మీ యొక్క హాజరు నిమిత్తం **ది. 22-02-2024వ తేదీన ఉదయం 10.30 ని॥లకు** పై కోర్టు వారి ఎదుట హాజరు అయి మీ ఆక్షేపణలు తెలియపరచు కోవలెను. లేనియెడల మీ పరోక్షమున తీర్మానించబడును.

వాయిదా తేదీ: 22-02-2024

N.V.SUBBA RAO

కొవ్వూరు — Advocate, Kovvur

ది.06-02-2024 — Cell: 9440330449